మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్ స్మారకార్థం అన్నదానం

బెల్లంపల్లి, ఆగస్టు 4 : మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేశ్ స్మారకార్థం మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో అమ్మ ఒడి ఎన్జీవో అన్నదాత ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రూరల్ బస్టాండ్ వద్ద అన్నదానం నిర్వహించారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని ట్రస్ట్ చైర్మన్ గుండా సరోజ నిరుపేదలకు భోజనం అందించారు. కుటుంబ సభ్యులు గుండా మమత, అమ్మ ఒడి వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, బ్రాంచ్ మేనేజర్ హనుమాండ్ల మధుకర్, సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, సిద్ధమల్ల రఘు, యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది..

అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ కొడుకు సాయికుమార్ స్మారకార్థం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో రూరల్ బస్టాండ్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కౌన్సిలర్ ప్రభాకర్, నాయకులు ఎనగందుల వెంకటేశ్, బత్తుల రవి, జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీశ్, కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, సలహాదారుడు కందుల రాజన్న పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలపై కేసు

బెల్లంపల్లి, ఆగస్టు 4 : గంజాయి విక్రయిస్తున్న మండలంలోని బట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన బొగ్గుల సంపత్, పాలవేణి గణేశ్‌పై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఏసీపీ రవికుమార్ తెలిపారు. సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ వివరాలను వెల్లడించారు. సంపత్, గణేశ్ బట్వాన్‌పల్లి శివారులో గంజాయి విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా, వారి వద్ద గంజాయి లభించింది. వారిని విచారించగా, అదే గ్రామానికి చెందిన అభి వద్ద రూ.300 చొప్పున 15 ప్యాకెట్లు కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. కొంత వాడుకొని, మిగిలిన గంజాయిని విక్రయించేందుకు గ్రామ శివారుకు వచ్చారు. అటువైపుగా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకొని, 90 గ్రాముల రూ.2250 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు.

గంజాయితో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు

సీసీసీ నస్పూర్, ఆగస్టు 4 : యువత గంజాయితో తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని రూరల్ సీఐ ఆకుల అశోక్ సూచించారు. నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రూరల్ సీఐ ఆకుల అశోక్, ఎస్ఐ నెల్కి సుగుణాకర్ గంజాయితో పట్టుబడిన యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కేసుల నమోదుతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించవని సూచించారు. ఇప్పటికైనా గంజాయి, ఇతరాత్ర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయిపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచిందని, గంజాయి నిర్మూలనకు టెస్టింగ్ కిట్లు వచ్చాయని తెలిపారు.

భూ కబ్జా అవాస్తవం

- మాజీ సైనికుల సంక్షేమ సంఘం

మంచిర్యాలటౌన్, ఆగస్టు 4 : కార్గిల్‌లో పోరాడిన మాజీ సైనికుడు భూ కబ్జాచేసినట్లు ఎమ్మెల్యే చెప్పాడని బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. మంచిర్యాలలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు బాల్నే భాస్కర్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బీ రవి, కోశాధికారి డీబీ చారి మాట్లాడారు. మాజీ సైనికుడు భూకబ్జా చేశాడని ఎమ్మెల్యే అన్నట్లు బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజానికి ఎమ్మెల్యే అలా ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. రాజకీయాల కోసం మాజీ సైనికులను వాడుకోవడం తగదని సూచించారు. బీజేపీ నాయకుల మాటలు మాజీ సైనికుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయన్నారు.

కెరమెరి : కోతకు గురైన ఇందాపూర్ రహదారి

వాంకిడి: బురదమయంగా రాజీవ్‌నగర్ రోడ్డు

వేమనపల్లి : వంతెన అప్రోచ్ రోడ్డుపై ఏర్పడిన గుంతలు

భయపెడుతున్న రోడ్లు

- అడుగు అడుగుకో గుంత.. నిండా బురద
- ప్రయాణానికి జంకుతున్న ప్రజలు

కాసిపేట : చెరువును తలపిస్తున్న కొండాపూర్ యాప రోడ్డు

కాసిపేట, ఆగస్టు 4 : కాసిపేట మండలంలోని కాసిపేట, కొండాపూర్ యాప వరకు ఉన్న ప్రధాన రహదారి.. ప్రజలు, వాహనదారులు, సింగరేణి, ఓరియంట్ కార్మికులను భయపెడుతున్నది. వేరే దారిలేక దిక్కుతోచని స్థితిలో రాకపోకలు సాగిస్తూ తాము దవాఖాన పాలు.., వాహనాలు షెడ్ల పాలవుతున్నాయని వాపోతున్నారు. కాసిపేట–కొండాపూర్ యాప వరకు రోడ్డు మొత్తం అధ్వానమై, పగుళ్లు తేలి ప్రమాదకర మారింది. అయినా పట్టించుకునే నాథుడు కరువయ్యారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు గుండా కాసిపేట 1వ గని, కాసిపేట 2 గని కార్మికులు, ఓరియంట్ సిమెంట్ కంపెనీకి చెందిన కార్మికులు, మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. నైట్ డ్యూటీలకు వెళ్లే కార్మికులు తరచూ ప్రమాదాలకు గురవడం సాధారణమైంది. ఇటీవల గుంతలో అదుపుతప్పి పడిపోయి, ఓ యువకుడు మృతిచెందాడు. కొండాపూర్ యాప ప్రధాన రహదారైతే ఇక చెరువును తలపిస్తున్నది. నాయకులు, అధికారులు స్పందించి, రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు, మండల ప్రజలు కోరుతున్నారు.

కెరమెరి, ఆగస్టు 4: కెరమెరి మండలం ఖైరి నుంచి ఇందాపూర్ వైపు వెళ్లే రహదారి కోతకు గురైంది. వాహనాలు అదుపు తప్పితే కల్వర్టు కింద ఉన్న కాలువలో పడి ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్నదని వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేయాలని కోరుతున్నారు.

వాంకిడి, ఆగస్టు 4: వాంకిడి మండలంలోని ఎనోలి, రాజీవ్‌నగర్, సామేల, కోసార గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ వర్షాలతో బురదమయంగా మారాయి. గుంతల్లో నీరు చేరడంతో ఈ రోడ్లపై వెళ్లేందుకు వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతల్లో మొరం పోయించి, మరమ్మతులు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

లింగాపూర్, ఆగస్టు 4 : లింగాపూర్ మండలం జాములధార–దాంపూర్ వరకు రోడ్డు పూర్తిగా బురదమయమైంది. కనీసం కాలినడకన కూడా వెళ్లలేని పరిస్థితి దాపురించింది. మండల కేంద్రం నుంచి జాములధార మీదుగా తిర్యాణి వరకు వెళ్లాల్సిన ప్రధాన రోడ్డు ఇదే కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతలతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అధికారులు స్పందించి, మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

లింగాపూర్ : బురదమయమైన జాములధార ప్రధాన రోడ్డు

వేమనపల్లి, ఆగస్టు 4 : వేమనపల్లి మండలంలోని నీల్వాయి వాగుపై హై లెవల్ వంతెన ఏర్పాటు చేసినా ఇరువైపులా బీటీ అప్రోచ్‌రోడ్డు వేయకుండా కంకర నింపడంతో రోడ్డంతా గుంతలుగా మారింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి కింద పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే గంతలను పూడ్చివేయాలని, అలాగే శాశ్వతంగా బీటీ అప్రోచ్‌రోడ్డును నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సీఎం వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

సీసీసీ నస్పూర్/శ్రీరాంపూర్, ఆగస్టు 4 : ప్రైవేట్ పాఠశాలల టీచర్లపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కితీసుకోవాలని ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల మెప్పు కోసం ప్రైవేట్ పాఠశాలల్లో ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వారిని పెట్టుకొని నడిపిస్తున్నారని వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అవగాహనా రాహిత్యంతో మాట్లాడడం సరికాదని మండిపడ్డారు. డీఎస్సీ నోటిఫికేషన్లు లేక బీఈడీ, టీటీసీ చేసిన చాలా మంది అభ్యర్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయవృత్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. అలాంటివారిని అవహేళన చేసేలా మాట్లాడడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 10వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, ఇందులో 5 లక్షల మంది టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రైవేట్ పాఠశాలలపై నోరుపారేసుకోవడం సరికాదని పేర్కొన్నారు.

మాజీ కౌన్సిలర్ మృతి

మంచిర్యాలటౌన్, ఆగస్టు 4 : మంచిర్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దాసరి లచ్చన్న గుండెపోటుతో మృతిచెందారు. నాలుగు రోజుల క్రితం మోకాలు నొప్పికి ఆపరేషన్ కోసం పట్టణంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేరిన ఆయన, ఆపరేషన్ అనంతరం గుండెపోటుతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2005–10 మధ్య 18వ వార్డు కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహించారు. లచ్చన్నకు భార్య, కొడుకు ఉన్నారు. పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు.

శ్రీరాంపూర్, ఆగస్టు 4 : దాసరి లచ్చన్న మృతి మున్నూరు కాపులకు తీరని లోటని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్, జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపతి సురేశ్, పీఆర్వో బీ రాజేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుండెపోటుతో ఆయన మృతి విచారకరమని, సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నామని తెలిపారు.

విధుల నుంచి తొలగించాలి

నస్పూర్, ఆగస్టు 4 : మంచిర్యాల పట్టణంలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాళ్లను వెంటనే విధుల నుంచి తొలగించాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాళ్ల నిర్లక్ష్యం వల్లే విద్యార్థినికి కరెంట్ షాక్ తగిలిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిని విధుల నుంచి తొలగించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు.

కరపత్రాలు విడుదల

నస్పూర్, ఆగస్టు 4 : సిద్దిపేటలో ఈ నెల 17, 18, 19వ తేదీల్లో జరిగే రాష్ట్ర విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతుల కరపత్రాలను పీడీఎస్‌యూ విద్యార్థి సంఘ నాయకులు ఆదివారం విడుదల చేశారు. శిక్షణ తరగతుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు సిద్ధార్థ, చరణ్, అన్వేష్, మనోహర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన

సీసీసీ నస్పూర్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సీసీసీ నస్పూర్, ఆగస్టు 4 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విగ్రహానికి మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్, జిల్లా కార్యదర్శి మండల రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి భూపెల్లి మల్లన్న, కోర్ కమిటీ సభ్యుడు గరిసె రామస్వామి, మాల సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు గోశిక మనోజ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జవాజి నందయ్య, ధోనిపెల్లి లింగయ్య, తలారి రాజు, దామర్ల పద్మయ్య, రాయలింగు, పండుగ శ్రీనివాస్, మాసు మల్లేశ్, కిరణ్, భీమరాజు, శేఖర్, అభిలాష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఆగస్టు 4 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 11, 12 తేదీల్లో తలపెట్టిన హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రాజనర్సు, తిరుపతి, మధుబాబు, శ్రీనివాస్, అమృత, ధనలక్ష్మి, రవళి, పోశం పాల్గొన్నారు.

నూతన కమిటీ

దండేపల్లి, ఆగస్టు 4 : దండేపల్లి మండల జై భీమ్ సైనిక్‌దళ్ మాలమహానాడు యువజన మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాపెల్లి జీవన్, ఉపాధ్యక్షుడిగా తీగల జీవన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా క్యాతం వినయ్‌కుమార్, జనరల్ సెక్రటరీగా సంతపురి కిరణ్, సెక్రటరీగా తీగల వెంకటేశ్, సలహాదారులుగా మన్నె సాగర్, ప్రచార కార్యదర్శిగా నీరటి అఖిల్, బత్తుల దినేశ్, మేకల రాకేశ్, క్యాషియర్‌గా నిఖిల్, అధికార ప్రతినిధిగా నగేశ్, పలువురు సభ్యులుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆసాది పురుషోత్తంను సన్మానించారు. మాల మహానాడు మండలాధ్యక్షుడు మాడ దయాకర్, లక్ష్మణ్, మగ్గిడి శ్రీనివాస్, రాజన్న, నరేష్, శ్రీనివాస్, మోహన్‌దాస్ పాల్గొన్నారు.

రైలు కిందపడి ఒకరి మృతి

బెల్లంపల్లి, ఆగస్టు 4 : బెల్లంపల్లి కన్నాల శివారులో ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని రైలు కిందపడి ఒకరు మృతిచెందినట్లు రైల్వే ఎస్ఐ కేంసారం సంపత్ తెలిపారు. మృతుడి వివరాలు తెలియవని, 30 నుంచి 35 ఏండ్లు ఉంటాయని పేర్కొన్నారు. పూలరంగు చొక్కా, తెల్లని ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానలో భద్రపర్చినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 83285 12176, 94908 71784 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ముగ్గురిపై కేసు

నెన్నెల, ఆగస్టు 4 : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌పై సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేస్తూ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టిన పల్ల మహేశ్, మెస్కె రామన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. 2న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేపై మహేశ్, రామన్న ఫొటోలు మార్ఫింగ్ చేసి, వాట్సాప్ గ్రూపుల్లో పెట్టారని పేర్కొన్నారు. నెన్నెలకు చెందిన మిట్ట కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే పెద్ద లంబాడి తండాకు చెందిన ధరావత్ తరుణ్ గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. పదిలీటర్ల గుడుంబా, బైక్ స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో

సిర్పూర్(టీ), ఆగస్టు 4 : సిర్పూర్(టీ) మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో సత్యనారాయణ ఆదివారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈవోగా విధులు నిర్వహించిన కృష్ణమూర్తి మంచిర్యాల జిల్లా భీమారం మండలానికి బదిలీ అయ్యారు. జీపీ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవోను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఫోన్ల రికవరీకి ప్రత్యేక బృందం

మందమర్రి, ఆగస్టు 4 : మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీకి ప్రత్యేక బందం ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఇటీవల మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న నలుగురికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం అప్పగించారు. ఇప్పటి వరకు పోగొట్టుకున్న, చోరీకి గురైన 90 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.

ముమ్మరంగా భీం విగ్రహ పనులు

పెంచికల్‌పేట్, ఆగస్టు 4 : పెంచికల్‌పేట్ మండలంలోని జిల్లేడ గ్రామంలో కుమ్రం భీం విగ్రహ నిర్మాణ పనులను గ్రామస్తులు ముమ్మరంగా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరీ బాయి, గ్రామ అధ్యక్షుడు మధుకర్, గ్రామస్తులు గురుదాస్, శ్రీనివాస్, శ్రీకాంత్, సత్తన్న, పోశం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

దహెగాం, ఆగస్టు 4 : మండల కేంద్రంలోని మల్లవాగు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొంచవెల్లి గ్రామానికి చెందిన చౌదరి నవీన్(17) మృతి చెందగా, చిప్ప సూరజ్‌కు తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ కందూరి రాజు తెలిపారు. చిప్ప సూరజ్ ఎలక్ట్రికల్ పని చేస్తుంటాడు. ఎలక్ట్రికల్ సామాను తీసుకువచ్చేందుకు బైక్‌పై నవీన్‌ను తీసుకొని కాగజ్‌నగర్ వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో దహెగాం మల్లన్నవాగు సమీపంలోని కల్వర్టు వద్ద రోడ్డు పక్కన నిలిపి ఉన్న మరో బైక్‌ను ఢీ కొట్టారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే బ్లూకోర్టు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, అంబులెన్స్‌లో కాగజ్‌నగర్ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి నవీన్ మృతి చెందాడు. నవీన్ తండ్రి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నవీన్ దహెగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ సెకండియర్ చదువుతున్నాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ప్రజా సమస్యలపై పోరాడాలి

సీసీసీ నస్పూర్, ఆగస్టు 4: ప్రజల సమస్యలపై పోరాటాలు చేయాలని శంకర్ నాయకులు, కార్యకర్తలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేని సూచించారు. సీసీసీ నస్పూర్ నర్సయ్య భవన్‌లో ఆదివారం మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సీనియర్ నాయకుడు అల్లా లచ్చిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మండల నూతన నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జోగుల మల్లయ్య, సహాయ కార్యదర్శులుగా లింగం రవి, మొగిలి లక్ష్మణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండీ అఫ్రోజ్‌ఖాన్, మిర్యాల రాజేశ్వర్‌రావును ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గసభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, కారుకూరి నగేశ్, వీరభద్రయ్య, బాజీసైదా, కొట్టె కిషన్‌రావు, దొడ్డిపట్ల రవీందర్, సురేశ్, రామన్న, మహేశ్, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 4 : ఈ నెల 8న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని తుడందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం చిన్నయ్య, జిల్లా అధ్యక్షుడు మధుకర్ కోరారు. కాగజ్‌నగర్ పట్టణంలో సంబంధిత కరపత్రాలను విడుదల చేశారు. తుడుం దెబ్బ జిల్లా ప్రధానకార్యదర్శి భిక్షపతి, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాజయ్య, ఉపాధ్యక్షుడు ఓదెలు పాల్గొన్నారు.

కాసిపేట, ఆగస్టు 4 : కాసిపేటలో ఆదివాసీ దినోత్సవ నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. పలు తీర్మానాలు చేశారు. ఆదివాసీ గూడేల్లో 9న ఉదయం 8 గంటలకు ఆకుపచ్చ జెండాను ఎగురవేయాలని, అనంతరం దేవాపూర్, యాప, కాసిపేట మండల కేంద్రంలో నిర్వహించే జెండా కార్యక్రమానికి హాజరవ్వాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మడావి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఆత్రం మహేశ్, కోశాధికారి కుర్సింగ తిరుపతి, ఉపాధ్యక్షులు మడావి గోపాల్, మడావి మధూకర్, సంద్ర భూమన్న, కార్యదర్శి పెంద్రం ప్రభాకర్ పాల్గొన్నారు.

లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ అవార్డు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 4 : లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ అవార్డును మంచిర్యాల జిల్లాకు చెందిన డా.ఉదారి చంద్రమోహన్ గౌడ్ అందుకున్నట్లు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24కు గాను యూత్ ఎక్స్ఛేంజ్, స్పోర్ట్స్‌లో ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు లభించింది. లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 చైర్ పర్సన్ లయన్ తీగల మోహన్ రావు ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని కేవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డా.బాబు రావు, పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ సునీల్ కుమార్ ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు ద్వారా యువతకు సేవ చేసే బాధ్యత మరింత పెరిగిందని, రానున్న రోజుల్లో యువత డ్రగ్స్‌కు ప్రభావితం కాకుండా మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ రాజిరెడ్డి, జిల్లా గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర రావు, కేబినెట్ సెక్రటరీ వాలేటి శ్రీనివాస్ రావు, వివిధ జిల్లాల లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చెన్నూర్ రూరల్, ఆగస్టు 4 : చెన్నూర్ మండలం కిష్టంపేటలో ట్రాక్టర్ యజమాని బుర్ర కృష్ణ ఇసుక దందాకు పాల్పడుతున్నట్లు చెన్నూర్ సీఐ రవీందర్ తెలిపారు. శనివారం రాత్రి అందిన సమాచారం మేరకు కిష్టంపేట సమీపంలో పెట్రోలింగ్ చేస్తుండగా, సుద్దాల వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామన్నారు. బుర్ర కృష్ణ కొద్దినెలల నుంచి అక్రమ ఇసుక దందాకు పాల్పడుతున్నాడని తెలిపారు. గతంలో కూడా పోలీసులకు ఒకసారి, మైనింగ్ అధికారులకు రెండుసార్లు పట్టుబడినట్లు సీఐ వివరించారు. కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేసినట్లు తెలిపారు.

11 కేవీ విద్యుత్ తీగల మరమ్మతులు

తాండూర్, ఆగస్టు 4 : తాండూర్ మండలంలోని రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనుల నేపథ్యంలో 11 కేవీ తీగలు చెడిపోయాయని, మరమ్మతులు చేపట్టి ఆదివారం విద్యుత్ సరఫరా చేశామని ఏఈ ప్రభాకర్ తెలిపారు. పనుల నేపథ్యంలో విద్యుత్ కేబుళ్లు పాడైపోయాయని తెలిపారు. దీంతో మూడు నెలల నుంచి తాండూర్, కాసిపేట, ద్వారకాపూర్, కొత్తపల్లి, కత్తెర్ల తదితర గ్రామాలకు రేచిని సబ్ స్టేషన్, గోపాల్ నగర్ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా కొన్ని గ్రామాలకు కొంతమేర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిందని తెలిపారు. రైల్వే సహకారంతో నూతనంగా నాలుగు 11 కేఆర్ అండర్ గ్రౌండ్ కేబుళ్లు వేసినట్లు, వీటి ద్వారా శనివారం తాండూర్, కాసిపేట ఫీడర్లకు సంబంధించిన అన్ని గ్రామాలకు తాండూర్ సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ అందించినట్లు వెల్లడించారు.

'సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించా'

కౌటాల, ఆగస్టు 4 : జిల్లాలో, సిర్పూర్ నియోజకవర్గంలోని సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించానని ఎమ్మెల్యే హరీశ్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. తుమ్మిహట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని, అందుకు కేటాయించిన రూ.250 కోట్లు ఎలా సరిపోతాయన్నారు. ప్రతీ మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, కాగజ్‌నగర్‌లో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.

కంకాలమ్మ ఆలయ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వన మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు మొక్కలు నాటారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, ఎఫ్ఎస్‌వో తులసీదాస్ నాయక్, ఎఫ్‌బీవో శ్రీదేవి, బీజేపీ నాయకులు రాజేందర్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కనకయ్య, సభ్యులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

కాగజ్‌నగర్, ఆగస్టు 4 : కుక్కలదాడిలో చుక్కల దుప్పి మృతి చెందినట్లు కాగజ్‌నగర్ ఎఫ్ఆర్‌వో రమాదేవి ఆదివారం తెలిపారు. డబ్బా, కడంబా గ్రామ పరిసరాల్లో చుక్కల దుప్పిని కుక్కలు వెంటపడి దాడి చేస్తుండగా డబ్బా గ్రామస్తులు కాపాడి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ అధికారులు, పశు వైద్యాధికారులు ఘటనా స్థలానికి చేరుకునేలోపే గాయపడిన చుక్కల దుప్పి మృతి చెందినట్లు ఆమె తెలిపారు.

వీడని వర్షం.. పంటలకు నష్టం

వాంకిడి, ఆగస్టు 4 : పదిహేను రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో పత్తి, పెసర తదితర పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. చేలలో చేరిన వరదతో కలుపుతీత పనులు నిలిచిపోయాయి. పత్తిలో తెగుళ్లు సోకాయి. మరో ఐదు రోజుల పాటు వర్ష సూచన ఉన్నదని, చేలల్లో నుంచి నీటిని బయటకు పంపించాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

ట్యూబ్‌లైట్ల తయారీపై శిక్షణ

నస్పూర్, ఆగస్టు 4 : తెలంగాణ రాష్ట్ర గ్రీన్‌కోర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న జిల్లా సైన్స్ కేంద్రంలో 150 మంది (8, 9వ తరగతుల) విద్యార్థులకు ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ తయారీపై ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నట్లు డీఈవో యాదయ్య ఆదివారం ఒక ప్రకటనల తెలిపారు. ప్రతీ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందని పేర్కొన్నారు. మొదట రిజిస్ట్రేషన్ చేసుకున్న 50 పాఠశాలలకు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నెల 6లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

నేడు 'స్వచ్ఛదనం-పచ్చదనం'

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఆగస్టు 4 : ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం 'స్వచ్ఛదనం– పచ్చదనం' నిర్వహించనున్నట్లు కమిషనర్ భుజంగ్‌రావు ఆదివారం తెలిపారు. ఈ నెల 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

మందమర్రి, ఆగస్టు 4 : క్యాతనపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. 2వ వార్డు జ్యోతినగర్ కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.30 లక్షలతో వరదకాలువ నిర్మాణంతో పాటు, 9వ వార్డు అమ్మ గార్డెన్ మంజునాథ హిల్స్ కాలనీలో రూ.94 లక్షలతో నిర్మించిన, నిర్మించతలపెట్టిన రోడ్లు, డ్రైనేజీలు, భరత్‌నగర్‌లో రూ.60 లక్షలతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, పనులను ప్రారంభించారు. అలాగే మంజునాథ హిల్స్ కాలనీలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. అనంతరం రామకృష్ణాపూర్‌లోని గురుకుల పాఠశాలను మందమర్రి ఏరియా జీఎం మనోహర్‌తో కలసి సందర్శించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, కమిషనర్ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, ఏఈ అచ్యుత్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నాల్గో తరగతి ఉద్యోగుల సమావేశం

హాజీపూర్, ఆగస్టు 4 : జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్ ఆధ్వర్యంలో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇటీవల జిల్లాలో జరిగిన ఉద్యోగోన్నతుల్లో 317 జీవో బాధితుల సమస్యలు, ఉద్యోగులు పని చేసే స్థలాల్లో మౌలిక వసతుల ఏర్పాటు, మహిళా ఉద్యోగుల సమయ పాలన అంశాలపై చర్చించినట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు. సమావేశంలో చర్చించిన అంశాలపై సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కమ్ముల గోవర్ధన్, కోశాధికారి శీలం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలి

దండేపల్లి, ఆగస్టు 4 : బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ రూ.2లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12,500, వరికి రూ.500 బోనస్ వంటి అనేక హామీలు ఇచ్చి, అమలు చేయకుండా మోసం చేస్తున్నదని మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.4 వేలు, రైతు కూలీలకు రూ.12,500, రైతు భరోసా రూ.15 వేలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు గోపతి రాజయ్య, నాయకులు ప్రభాకర్, నర్సింహులు, రవిగౌడ్, గురువయ్య, శ్రీనివాస్, అక్కల దివ్య, నందుర్క సుగుణ, శ్రీదేవి, అశోక్, సత్యనారాయణ, శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడి కుటుంబానికి పరామర్శ

దండేపల్లి, ఆగస్టు 4 : దండేపల్లి మండలం తాళ్లపేటకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ముస్తఫా తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కో–ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట నాయకులు నజీర్, మన్సూర్, ఫజియుద్దీన్ తదితరులున్నారు.

మంచిర్యాల పట్టణ నిర్మాణ మహాసభ

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 4 : సీపీఐ మంచిర్యాల పట్టణ నిర్మాణ మహాసభను ఆదివారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరై, భవిష్యత్ కార్యక్రమాలు, కమ్యూనిస్టు పార్టీ చేసిన ఉద్యమాలు, సాధించిన విజయాల గురించి ప్రసంగించారు. అనంతరం మంచిర్యాల పట్టణ నూతన సమితిని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా కలిందర్ అలీ ఖాన్, సహాయ కార్యదర్శిగా చాడ మహేందర్ రెడ్డి, కుంచాల శంకరయ్య, బియ్యాల రాజేశం, కనక లక్ష్మిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవి పోచన్న, కోడి వెంకటేశం, మండ యాదగిరి, గాజుల రవికుమార్ పాల్గొన్నారు.